
శ్రీ శంభుదేవుని ప్రార్థన

శ్రీరస్తు


శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/





శ్రీ శంభుదేవుని ప్రార్థన

01. జయ ఫాలనయన శ్రితలోలనయన
సితశైలనయన శర్వా।
జయ కాలకాల జయ మృత్యుమృత్యు
జయ దేవదేవ శంభో॥

02. జయ చంద్రమౌళి నమదింద్రమౌళి
మణిసాంద్రహేళి చరణా।
జయ యోగమార్గ జితరాగదుర్గ
మునియాగభాగ భర్గా॥

03. జయ స్వర్గవాసి మతివర్గభాసి
ప్రతిసర్గసర్గ కల్పా।
జయ బంధుజీవ సుమబంధుజీవ
సమసాంధ్యరాగ జూటా॥

04. జయ చండచండతర తాండవోగ్రభర
కంపమాన భువనా।
జయ హార హీర ఘనసార సారతర
శారదాభ్రరూపా॥

05. జయ శృంగి శృంగి శ్రుతి భృంగి భృంగి
భృతి నంది నంది వినుతీ।
జయ కాలకంఠ కలకంఠ కంఠ
సురసుందరీస్తుత శ్రీ॥

06. జయ భావజాత సమభావజాత
సుకళాజిత ప్రియాహ్రీ।
జయ దగ్ధభావ భవ స్నిగ్ధభావ భవ
ముగ్ధభావ భవనా॥

07. జయ రుండమాలి జయ రూక్షవీక్ష
రుచిరుంద్రరూప రుద్రా।
జయ నాసికాగ్ర నయనోగ్ర దృష్టి
జనితాగ్ని భుగ్న విభవా॥


08. జయ ఘోర ఘోరతరతాపజాప తప
ఉగ్రరూప విజితా।
జయ కాంతిమాలి జయ క్రాంతికేలి
జయ శాంతిశాలి శూలీ॥

Kiron Type Institute

09. జయ సూర్యచంద్రశిఖి సూచనాగ్ర
నయలోచనాగ్ర ఉగ్రా।
జయ బ్రహ్మ విష్ణు పురుహూత ముఖ్య
సురసన్నుతాంఘ్రి యుగ్మా॥

10. జయ ఫాలనేత్ర జయ చంద్రశీర్ష జయ
నాగభూష శూలీ।
జయ కాలకాల జయ మృత్యుమృత్యు
జయ దేవదేవ శంభో॥

ఇతి శ్రీ శంభుదేవుని ప్రార్థన సంపూర్ణమ్



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute